నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ గురువారం 17, జూలై, 2025

# బువ్వ కోసం అవ్వ పాటులు



**అమలాపురం. జూలై16.( నవ భూమి ప్రతినిధి)** పురాతన భారతీయ జీవన విధానంలో చేతి వృత్తులు తయారుచేసే సౌందర్య స్థానం ప్రత్యేకమైనది. కానీ ఈ చేతి వృత్తులపై ఆధారపడి జీవనం సాగించిన శ్రమజీవులు నేటి తరంలో ఆదరణ కోల్పోయి నిరాశలు అవుతున్నారు. పూర్వం తాత ముత్తాతల కాలం నుంచి ఈ చేతివృత్తులు మీద ఆధారపడి జీవనంసాగిస్తున్న శ్రామికులు నేడు ఇతర పనులకు వలస వెళ్లి జీవనం సాగించవలసి వస్తుంది ప్రత్యేకమైన వీరి వృత్తి వెదురు దెబ్బలతో బుట్టలు తట్టలు. చాటలు రకరకాల జల్లెడలు చాపలు డబ్బాలు డబ్బా పూల కుండీలు గిన్నెలు అలా ఎన్నో అనేక రకరకాల అందమైన వస్తువుల తయారుచేసి ఎంతో నైపుణ్యం కల శ్రామికులు చిన్నతనం నుంచి తాతలు దగ్గర శిక్షణ పొందుతూ తరతరాలగా వారసత్వంగా ఈ కలను సాగిస్తున్నారు వీరు తయారు చేసే ఒక బుట్ట తట్ట తయారీకి ముందు వెదురును కోసి నీళ్లతో తడిపి ముదును మెత్తగా చేసి చిన్న చిన్న ముక్కలుగా తయారు చేస్తారు ఆ తరువాత వారు నైపుణ్యంతో ఎంతో సహనంతో సాగసక్యంగా తట్టలను బు ట్టలను అల్లుతూ ఆ తయారుచేసి ఒక్కొక్క బుట్టలు వెనుక కొన్ని గంటలపాటు శ్రమించి తయారు చేయవలసి ఉంటుంది ఈ అల్లిక వెనక ఎంతో శ్రమ దాగి ఉంది ఈ శ్రమజీవులు తయారు చేసే ప్రతి అల్లికలో ఒక చరిత్ర కలిగిన వస్తువులను అల్లుతారు కానీ ఇలాంటి శ్రామికుల జీవితాలలో ఎన్నో కష్టాలు ఉన్నాయి వీరికి ఆదాయ మార్గాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. వీరు తయారు చేసే వస్తువు లు పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ఎంతో నైపుణ్యంతో తయారు చేసే వస్తువులు మార్కెట్లో తక్కువ ధరలకు అమ్మకాలు జరగటం దీనికి తోడు ప్లాస్టిక్ వస్తువుల వల్ల పోటీ పెరగటం వీరి జీవనం అంతంత మాత్రమే సాగుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం ఈ శ్రమజీవుల అవసరాలకు సరైన మార్కెట్ లభ్యత ప్రభుత్వ ప్రోత్సాహం ఈ కలలను గౌరవించివీరు తయారు చేసే ఉత్పత్తులను కొనుగోలు చేయటం గ్రామీణ జీవనశైలికి పర్యావరణానికి ప్రభుత్వం చేయూత నిచ్చే ఆ దిశగా ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కళాకారుల శ్రమజీవులకు చేయూతనివ్వాలని ఆ దిశగా ప్రజాప్రతితులు కూడా శ్రమజీవులు గుర్తించి వారికి చేయూతనివ్వాలని శ్రమజీవులు

# ఆగడాలంకలో పారిశుధ్య పరిరక్షణ పనులకు ప్రత్యేక చర్యలు

**ఆగడాలంక పంచాయతీ కార్యదర్శి బసవరాజు సోములు**



**దెందులూరు (భీమడోలు) జులై 16 నవభూమి:** భీమడోలు మండలం ఆగడాలంక గ్రామంలో పారిశుధ్య పరిరక్షణకు గ్రామస్తులందరూ సహకారం అందించాలని తడి చెత్తా పొడి చెత్త వేరువేరుగా ఉంచాలని అన్నారు. ఇళ్ల చుట్టూ మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఆగడాలంకలోని డ్రైనేజీ పుడికతీత పనులను పంచాయతీ కార్యదర్శి బసవరాజు సోములు దగ్గరుండి పనులు చేయించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అను గుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పంచాయతీకి సంబంధించిన అన్ని రకాల పన్నులను సరైన సమయంలో సక్రమంగా చెల్లించి గ్రామ అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని ఆగడలంక పంచాయతీ కార్యదర్శి బసవరాజు సోములు కోరారు

# గుడివాక లంకలో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహనకు ప్రత్యేక చర్యలు

**గుడివాకలంక పంచాయతీ కార్యదర్శి గోరంట్ల శ్రీరాం**



**దెందులూరు జులై16 నవభూమి :**ఏలూరు రూరల్ మండలం గుడివాకలంక గ్రామంలో పారిశుధ్య పై గ్రామస్తులకు అవగాహన కలిగిస్తూ పారిశుధ్య పరిరక్షణకు గ్రామస్తులందరూ సహకారం అందించాలని తడి చెత్తా పొడి చెత్త వేరువేరుగా ఉంచాలని గుడివాకలంక పంచాయతీ కార్యదర్శి గోరంట్ల శ్రీరాం అన్నారు. ఇళ్ల చుట్టూ మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. గుడివాడ లంక లోని పారిశుద్ధ్య పనులను గుడివాకలంక పంచాయతీ కార్యదర్శి శ్రీరాం దగ్గరుండి పారిశుధ్య పరిరక్షణ పనులు డ్రైనేజీ పనులు బీసీ కాలనీ లో చేయించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అను గుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పంచాయతీకి సంబంధించిన అన్ని రకాల పన్నులను సరైన సమయంలో సక్రమంగా చెల్లించి గ్రామ అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని గుడివాకలంక పంచాయతీ కార్యదర్శి గోరంట్ల శ్రీరాం కోరారు. సుపరిపాలన పై తొలి అడుగు కార్యక్రమానికి గౌరవ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ రానున్న నేపథ్యంలో పంచాయతీ పరిధిలోని అన్ని శాఖల అధికారుల సమన్వయం చేసుకొని వారి పారిశుద్ధ్య పరిరక్షణ త్రాగునీరు తోపాటు అన్ని ఏర్పాట్లు ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తున్నామని పంచాయతీ కార్యదర్శి గోరంట్ల శ్రీరామ్ తెలిపారు

# చెట్టున్నపాడులో పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహనకు ప్రత్యేక చర్యలు

**చెట్టున్నపాడు పంచాయతీ కార్యదర్శి సీహెచ్ స్ఫూర్తి**

**దెందులూరు (భీమడోలు) జులై 16 నవభూమి:** భీమడోలు మండలం చెట్టున్నపాడు గ్రామంలో పారిశుధ్య పై గ్రామస్తులకు అవగాహన కలిగిస్తూ పారిశుధ్య పరిరక్షణకు గ్రామస్తులందరూ సహకారం అందించాలని తడి చెత్తా పొడి చెత్త వేరువేరుగా ఉంచాలని చెట్టున్నపాడు పంచాయతీ కార్యదర్శి సిహెచ్ స్ఫూర్తి అన్నారు. ఇళ్ల చుట్టూ మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. చెట్టున్నపాడులోని పారిశుద్ధ్య పనులను చెట్టున్నపాడు పంచాయతీ కార్యదర్శి సిహెచ్ స్ఫూర్తి దగ్గరుండి పారిశుధ్య పరిరక్షణ పనులు డ్రైనేజీ పనులు చేయించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అను గుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పంచాయతీకి సంబంధించిన అన్ని రకాల పన్నులను సరైన సమయంలో సక్రమంగా చెల్లించి గ్రామ అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని చెట్టున్నపాడు పంచాయతీ కార్యదర్శి స్ఫూర్తి కోరారు







## పెదవేగి కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులుగా

# తాతా సత్యనారాయణ ప్రమాణ స్వీకారం

◆ చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో పెదవేగి సొసైటీ ప్రమాణ స్వీకారం







**దెందులూరు జులై 16 నవభూమి:** పెదవేగి కోపరేటివ్ బ్యాంకు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బీసీ సంఘాల జిల్లా నాయకులు తాతా సత్యనారాయణ పెదవేగి కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా కొమ్మిన సతీష్, మరో డైరెక్టర్ గా పోతురాజు రాటాలు లను సొసైటీ కార్యదర్శి ఆర్ ఎస్ వి ప్రసాద్, గ్రామ సర్పంచ్ తాతా శ్రీరామ్మూర్తి , పెదవేగి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్ లతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పెదవేగి కోటిరెడ్డి బ్యాంక్ అధ్యక్షులుగా తాతా సత్యనారాయణ ను ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొప్పన సుధా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత,మండూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్, తాళ్ల గోకవరం గ్రామ సర్పంచ్ నెక్కలపూడి సురేష్ , దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) మోతుకూరు నాని బాబు, తెలుగు యువత దెందులూరు మండల అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ, రాట్నాలకుంట దేవస్థానం చైర్మన్ మన్నే శ్రీనివాసరావు, టిడిపి నాయకులు అన్నే శ్రీనివాసరావు, పామర్తి నాగభూషణం, పార్టీ నాయకులు కార్యకర్తలు పెదవేగి సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న తాతా సత్యనారాయణకు బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పెదవేగి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంచన మోహనరావు,అడపా రాఘవా , లక్ష్మీపురం సర్పంచ్ మేకా కనకరాజు, ఉంద్రాజవరం టిడిపి యూనిట్ చార్ట్ బాయి రాంప్రసాద్ , తెలుగు యువత నాయకుడు ఎర్నేటి పండు,నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు

# మాతృ మరణాలు జరగకూడదు

**అనంతపురం,జులై 16 నవభూమి** నగరంలోని డియంహెచ్ఓ కార్యాలయంలో డియంహెచ్ఓ డా.ఈబి.దేవి అధ్యక్షతన జూన్ మాసంలో జిల్లాలో శిశు మరణాలు, మాతృ మరణాలు జరగడానికి గల కారణాలపై ఆ ప్రాంత డాక్టర్స్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ మాతృమరణాలు, శిశుమరణాలని నివారించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మూఢనమ్మకాల వల్ల గర్భిణిలకు, పురిటిపిల్లలకు నాటు వైద్యంకానీ, తంత్ర వైద్యంకానీ చేయడం మంచిది కాదని, ఈ విషయమై ఆయా కుటుంబ సభ్యులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. వైద్య పరంగా ఎంతో అభివృద్ధి చెందిన ఈ రోజులలో కూడా మూఢనమ్మకాలు పాటించడం తగదన్నారు. వారిని చైతన్య పరచడం మన బాధ్యత అన్నారు. శిశు మరణం, మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి, మరణానికి గల కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటి కారణంతో మరో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా అత్యంత జాగ్రత్తగా ఆరువారాల నుండి ఆరు నెలలుపాటు తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. మాతృ మరణాలను నివారించడానికి వైద్య శాఖలో ఉన్న సూపర్వైజర్ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్ లో మాతృ మరణాలు జరిగిన చోట తానే స్వయంగా వచ్చి విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఐసిడియస్. ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్తహీనతతో బాధ పడకుండా చూడాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలలోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని, ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్తహీనత వున్నా, గుండె సంబంధిత సమస్యలు వున్నా, తక్కువ ఎత్తు, తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా, బిడ్డ పెరుగుదల లేకపోయినా, హైరిస్క్ గర్భవతులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్ వైద్య సిబ్బందికి, గర్భిణీ స్త్రీలకు, తల్లి బిడ్డ కు సంబంధించిన



డియంహెచ్ఓ డా.ఈబి.దేవి



ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.పాల్ రవికుమార్ మాట్లాడుతూ శిశు మరణాల విషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఏ శిశువు ఐన నెలలు నిండక పుట్టినా లేదా తక్కువ బరువుతో పుట్టినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నా, యన్.ఆర్.సిలో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించకూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. బుడ్డిపాలు తాగించడం మంచిది కాదన్నారు.– ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.యుగంధర్, డా.మధుసూదన్, మత్తు మందు నిపుణులు డా.ప్రణీత్, చిన్నపిల్లల నిపుణులు డా.ఇందిరా ప్రియదర్శిని, స్త్రీ వైద్య నిపుణులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు రాణి ఎస్తేరి, ప్రమీలాదేవి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారుడు రెవెన్యూ సమస్యల వలన


# ఇబ్బంది పడకూడదు

**బాపట్ల – నవభూమి :** ఏ ఒక్క లబ్ధిదారుడు రెవెన్యూ సమస్యల వలన ఇబ్బంది పడకూడదని సీసీఎల్ఏ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాజధాని అమరావతి నుండి బుధవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్రంలో భూముల రీ సర్వే 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీ సర్వే పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. ఈ సంవత్సరం నవంబర్ మాసం నాటికి ప్రభుత్వ భూములు అన్ని రీసెర్వే పూర్తి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రజలకు సానుకూలంగా స్పందించాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, రెవెన్యూ సమస్యల వలన ప్రజలు ఎవరు ఇబ్బంది పడకూడదని ఆయన అన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి అధికారులకు తెలిపారు. సర్వే శాఖ , తహసీల్దారులు ఆధార్ వెరిఫికేషన్ చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 20వేల ఆధార వెరిఫికేషన్ పెండింగ్ ఉందని, మొత్తం మీద రాష్ట్రంలో 5 లక్షల 51 వేల ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్ ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రతి మండల తహసీల్దారులు ఈ విషయమై తగు చర్యలు తీసుకొని ఈనెల 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు మరియు తహసిల్దారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల వారీగా ఆధార్ సీడింగ్ పై స్పెషల్ డ్రైవ్ పెట్టి ఆధార్ పెండింగ్ లను పరిష్కరించాలన్నారు. ఈ విషయమై జాయింట్ కలెక్టర్లు మరియు రెవెన్యూ డివిజనల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. మరణాలకు సంబంధించిన నివేదికపై విఆర్వోలు తనిఖీ చేసి వాటిని పూర్తి చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనంకు అర్హత ఉండి జాయింట్ ఎల్ పి ఎం వలన అనర్హులుగా ఉన్నాయెడల వాటిని ప్రత్యేకంగా హాజరై పరిష్కరించాలన్నారు. లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నించాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనంలో రెవెన్యూ మరియు సర్వే శాఖ వలన అనర్హులైనారని రాకూడదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిరోజు తహసిల్దార్లను కలిసి సమస్యలను తెలుసుకొని ప్రతిరోజు ఆన్ లైన్ డేటా ఆధారంగా మండల స్థాయి, గ్రామస్థాయిలలో సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి గ్రామంలో రీ సర్వే పూర్తి చేయాలన్నారు. రీ సర్వే పూర్తి చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. వీలైనంతవరకు భూముల మ్యూటేషన్ లో నిజమైన భూ యజమాని పేరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాల రీ వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ, కాలనీలోనూ ప్రభుత్వ భూములను గమనించి ఆ గ్రామాలకు స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో స్మశాన వాటికలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కనకరాజు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జునరావు , తదితరులు పాల్గొన్నారు.




# కరేడులో భూసేకరణ ఆపండి.. జీవో నెంబర్ 43ని రద్దు చేయండి

**కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కే సంజయ్ కుమార్**



**నెల్లూరు,జులై 16,(నవభూమి):**:కరేడు రైతుల అక్రమ భూసేకరణకు వ్యతిరేకంగా,జారీ చేసిన జీవో నెంబర్ 43ను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కే సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.కరేడు భూ సేకరణకు వ్యతిరేకంగా, రైతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ??ఆధ్వర్యంలో రెండవ రోజు నెల్లూరు నగరంలోని విఆర్ సి సెంటర్లో నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కే సంజయ్ కుమార్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి పిలుపుమేరకు నెల్లూరు లోని వి ఆర్ సి సెంటర్లో కరేడు రైతుల అక్రమ భూసేకరణకు వ్యతిరేకంగా,జారీ చేసిన 43 జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టడం జరిగిందన్నారు.కూటమీ ప్రభుత్వంలోని తెలుగుదేశం,జనసేన,బిజెపి పేద ప్రజల పక్షాన నిలబడుతుందా.. లేక కార్పొరేట్ కంపెనీల పక్షాన నిలబడుతుందో.. స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షుడు సిరివెళ్ల నరేష్,రూరల్ నాయకులు మల్లికార్జున రెడ్డి,జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ సుధీర్, సిటీ ఉపాధ్యక్షుడు ఇర్ఫాన్,అడ్వకేట్ సుధాకర్ రెడ్డికాంగ్రెస్ సీనియర్ నాయకులు హనీఫ్, ధనుంజయ్,సేవాదళ్ సుజాత,షేక్ ఖాదర్ బాషా, తదితరులు పాల్గొన్నారు

# నవభూమి " వార్తకు" స్పందించిన ఎంపీడీవో మహబూబ్ బీ






**కాశినాయన జులై 16 (నవభూమి)** కలసపాడు మండలం దిగువ తంబళ్లపల్లె గ్రామంలో పర్యవేక్షణ లోపం . . తాగునీరు కలుషితం అనే శీర్షిక నవ భూమి దినపత్రికలో మంగళవారం ప్రచురితమైంది. వెంటనే స్పందించిన మండల ఎంపీడీవో మహబూబ్ బీ బుధవారం గ్రామములోకి వెళ్లి పరిశించి మరమ్మత్తులు చేపట్టారు. రెండు రోజుల్లో వీధి లైట్లు కూడా ఏర్పాటు చేస్తాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉమ మహేశ్వర్ రెడ్డి , యంక రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# స్పోర్ట్స్ పాఠశాల ఎంపికలో జంపాపురం విద్యార్థులకు అన్యాయం

**కోసిగి.జులై16 (నవభూమి)** కోసిగి మండల పరిధిలోని జంపాపురం గ్రామానికి చెందిన విద్యార్థులు కార్తీక్ నాయుడు , గంగాధర్ , దేవరాజు , చంద్రశేఖర్ , ఈశ్వర్ , రామాంజనేయులకు స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలో తీవ్ర అన్యాయం జరిగిందని విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పిల్లలు రన్నింగ్ రేస్ , స్పోర్ట్స్ లో మంచి మెరిట్ సాధించిన డిస్టిక్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డిఎస్ఎ) భూపతిరావు రాజకీయ ప్రోద్బలానికి ,డబ్బులకు లొంగి తమ విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్లో సీటు రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్లైన్ సంబంధించి ఏవైనా అప్లికేషన్లు లేకుంటే సమయం ఇవ్వాలని వారు కోరారు. కోసిగి మండలం అంటేనే నిరక్షరాస్యతకు మారుపేరు , అటువంటిది మెరిట్ సాధించిన విద్యార్థులకు కాకుండా , ఏమాత్రం ప్రతిభ కనబరచని విద్యార్థులను ఎంపిక చేయడం ఏంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై పూర్తిస్థాయి విచారణ చేసి డిఎస్ఎ భూపతిరావుపై చర్యలు తీసుకొని తమ విద్యార్థులకు మరో అవకాశం ఇచ్చి సీటు వచ్చేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



నవభూమి
www.navabhoomi.in
6
విజయవాడ
గురువారం
17 । జూలై,2025



# స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించండి

**నెల్లూరు,జూలై 16,(నవభూమి):** నెల్లూరు జిల్లాలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు, డెకాయ్ ఆపరేషన్స్ (ఆకస్మిక తనిఖీలు) ఎక్కువగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ వారి ఛాంబర్లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం (పిసి పిఎన్‌డిటి) అమలుపై జిల్లా మల్టీ మెంబర్ అప్రోపరేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు,నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకునేందుకు జిల్లాలో వైద్యశాలలు, స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ మరింత ముమ్మరంగా నిర్వహించాలన్నారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించడమేనన్నారు.చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వైద్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కమిటీ సభ్యులు, ఎన్జీవోలు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుజాత, డిఎస్‌పి రామారావు, డెమో కనకదుర్గ,ఎన్‌జివో కవితారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పెదవేగి కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు తాతా సత్యనారాయణను సన్మానించిన యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్




**దెందులూరు జూలై 16 నవభూమి:** పెదవేగి కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులుగా తాతా సత్యనారాయణ బ్యాంక్ అధ్యక్షులు గా ప్రమాణస్వీకారం సందర్భంగా దెందులూరు మండలం ఉండ్రాజవరం గ్రామానికి చెందిన టిడిపి యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్. తెలుగు యువత నాయకుడు ఎర్నేటిపండు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో పాటు నూతన పెదవేగి బ్యాంక్ అధ్యక్షులు తాతా సత్యనారాయణ కు బోకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

# రైతులకు ఒక్కరోజే 25 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ

### వ్యవసాయ అధికారి వర ప్రసాద్




**కోసిగి జులై 16 (నవభూమి):** కోసిగి మండల పరిధిలోని బొంపల్లి, ఆర్లబండ, అగసనూరు, కోసిగి, సజ్జలగూడెం, బెళగల్ గ్రామాల రైతులకు కోసిగిలోని రైతు సేవా కేంద్రం ద్వారా బుధవారం నాడు ఒక్కరోజే 25 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చెయ్యటం జరిగిందని వ్యవసాయ అధికారి వరప్రసాద్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతుసేవాకేంద్రాలాద్వారా యూరియాను రైతులకు అందుబాటులో తేవటం జరిగిందని, గురువారం రోజున కూడా కోసిగి రైతు సేవా కేంద్రం ద్వారా యూరియా పంపిణీ చెయ్యటం జరుగుతుందని యూరియా కావలసిన రైతులు తమ పొలం పాస్ బుక్ మరియు ఆధార్ కార్డ్ తీసుకొని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని ఆయన తెలిపారు. అయితే యూరియా అవసరానికి మించి వాడటం వలన నేల నిస్సారమవ్వటమే కాకుండా పైరు శాఖీయ దశ ఎక్కువయ్యి రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగుతుందని అందుకే 150 రోజుల వరుకు పెరిగే వేరుశనగ, ప్రత్తి మొదలగు పైర్లపై 3 దఫాలుగా మాత్రమే అనగా విత్తనం వేసేటప్పుడు, నెల రోజులప్పుడు, 60 రోజుల దశలో పైపాటుగా యూరియాను చల్లుకోవాలని . నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువుల సమతుల్యత పాటించినప్పుడే మంచి దిగుబడులు సాధించవచ్చని పంట 60 రోజుల దశలో పోటాష్ వాడటం వల్ల రోగ నిరోధక శక్తి పెరగటమే కాకుండా మంచి దిగుబడులు సాధించవచ్చని ఆయన తెలిపారు.కాగా రైతుసేవా కేంద్రాల ద్వారా సకాలంలో యూరియాను అందించడం పై రైతులు హర్షం వ్యక్తం చేశారు. పంపిణీ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు చీరాల కుప్పడం చేనేతలకు అంకితం

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరుతో కుప్పడం పట్టు చీరలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డును చీరల చేనేతలకు అంకితం చేస్తున్నానని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. కుప్పడం పట్టు చీరలకు కేంద్రం ఇచ్చిన జాతీయస్థాయి అవార్డును అందుకుని బాపట్లకు చేరిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి వివిధ శాఖల జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి సన్మానించారు. శాలువలు కప్పి, పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. శతాబ్దాలుగా చేనేతల కృషి ఫలితమే కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించిందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వారు పడుతున్న కష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయన్నారు. చీరాల కుప్పడం పట్టు చీరలు ఎప్పటినుంచో ప్రాచుర్యం పొందాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో వెలుగులోకి వచ్చిందన్నారు. చీరాల కుప్పడం పట్టు చీరలకు ఢిల్లీలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డు, గౌరవం చేనేతలకే చెందుతుందన్నారు. కుప్పడం పట్టు చీరలను ఆన్ లైన్ వ్యాపార వేదికకు అనుసంధానం చేయాలన్నారు. సూర్యలంక బీచ్, వాడరేవు బీచ్ వద్ద, చీరాల పట్టణం, బాపట్ల పట్టణంలోని ప్రధాన కూడలిలో కుప్పడం పట్టు చీరల ప్రదర్శన, అమ్మకాలు జరపాలన్నారు. పొదుపు సంఘాల ద్వారా సంబంధిత నాలుగు ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటుచేసి, వ్యాపారాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేశమంతా ప్రాచుర్యం పొందిన కుప్పడం పట్టు చీరల ఉత్పత్తి విస్తృతం కావాలని, చేనేత కుటుంబాల్లోని నిరుద్యోగులు ఆసక్తిగా చేనేత వృత్తిలోకి అడుగులు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంచి ధరలు రావాలి, చేనేత వృత్తి లాభదాయకంగా మారాలి, చేనేతలకు మరింత ప్రయోజనం కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాసరావు, సిపిఓ షాలెంరాజు, డిపిఓ ప్రభాకర్ రావు, డ్వామా పిడి విజయలక్ష్మి, బాపట్ల, రేపల్లె ఆర్డీవోలు పి.గ్లోరియా, రామలక్ష్మి, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




### ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు

# ఉపసంహరించుకోవాలి

- వైసిపి ప్రభుత్వంలో తల్లికి వందనం 85 లక్షల మందికి ఇచ్చాం
- డిప్యూటీ మేయర్ దాసరి వాసంతి సాహిత్య
- సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చారా



**అనంతపురం జూలై 16 నవభూమి** ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని అనంతపురం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ ఒకవైపు అనంత వెంకట్రామిరెడ్డి రాజకీయ అనుభవం అంత వయసు తనకు ఉందని చెప్పడం బాగుంది గాని 45 ఏళ్ల రాజకీయ నేపథ్యం కలిగిన అనంత వెంకట్రామిరెడ్డి ని మీకు అనంతపురం నగర అభివృద్ధి మీ కళ్ళకు కనిపించలేదా అనడం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాదుకు తగదు అన్నారు. అనంత వెంకట్రామి రెడ్డి కుటుంబం గత 55 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నారని వారి కుటుంబం మంచి పేరున్న కుటుంబంగా గుర్తింపు పొందింది అన్నారు. అనంతపురం నగరంలో వైసీపీ ప్రభుత్వంలో18 నెలల్లో 311 కోట్లతో అర్బన్ లింక్ ఫ్లైఓవర్ నిర్మాణం, 25 కోట్లతో సీఎం స్పెషల్ గ్రాంట్,300 కోట్లతో మదర్ అండ్ చైల్డ్ బ్లాక్ నిర్మాణం, 2 కోట్లతో భైరవ నగర్ రోడ్, 1.98 కోట్లతో సూర్య నగర్ రోడ్, 21 కోట్లతో మైనర్ బ్రిడ్జి నిర్మాణం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధునీకరణ లాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి అన్నారు.టీ బీ ఆసుపత్రి ఆధునీకరణ, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో అనంతపురం నగరం లో ప్రతి మారుమూల ప్రాంతంలో కూడా మౌలిక వసతుల కల్పనలకు పెద్దపీట వేశామన్నారు.ఎమ్మెల్యే కు కళ్ళు బాగా కనిపిస్తున్నాయి, వారికి దృష్టి లోపం లేదు కాబట్టే సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదు అని, మహిళలకునెలకు 1500 ఇస్తామని ఇవ్వలేదు, ఉచిత గ్యాస్ సిలిండర్ ఇవ్వడం లేదు అని దుయ్యబట్టారు. ఇక నుంచి అయిన విమర్శలు లేకుండా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామి రెడ్డి ఆధ్వర్యంలో 1000 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్డు నుంచి పంగల్ రోడ్డు వరకు తమ ప్రభుత్వంలో ఆరు లైన్ల రోడ్డు వేయడం జరిగిందన్నారు. ప్రతి డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని సూపర్ సిక్స్ పథకాలతో పాటు 143 హామీలను ఇవ్వడం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తి అయిందని ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం గాని అభివృద్ధి గాని జరగడం లేదన్నారు. 50 ఏళ్లకు పెన్షన్లు ఇస్తామని చెప్పి కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు.

### పేద విద్యార్థి చదువు ఆగకుడదనే ఉద్దేశ్యంతోనే

# తల్లి ఖాతాలో రూ.15వేలు

- వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి ఎన్నో పరిశ్రమలు వెళ్ళిపోయాయి
- ఏపీని స్వర్ణాంధ్ర వైపు సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారు
- ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి





**అనంతపురం జూలై 16 నవభూమి** పేద విద్యార్థుల చదువు మధ్యలో ఆగకూడదనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థి తల్లి ఖాతాలో రూ .15 వేలు జమ చేస్తున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు.పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం బైరాపురం పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వాటి అమలు తీరును తెలుసుకునేందుకే స్థానిక ఎమ్మెల్యేలు ప్రజల వద్దకు రావడం జరిగిందని తెలిపారు. అర్హులై ఉండి ఇంకా సంక్షేమ పథకాలు రాని లబ్ధిదారులు ఉంటే వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదేవిధంగా అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇవే కాకుండా స్థానికంగా ప్రజలకు త్రాగునీరు ,విద్యుత్ ,సిసి రోడ్లు,రైతులకు రెవిన్యూ సమస్యలు , ప్రజలకు సంబంధించిన ఇతర సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. జగన్ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో పూర్తిగా అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో పరిశ్రమలు ఈ రాష్ట్రం నుంచి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఇప్పుడిప్పుడే ఏపీలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఈ ఐదేళ్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసి సుమారు 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే సత్య సాయి జిల్లాలో కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏర్పాటు కావడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రాంతానికి మరి కొన్ని పరిశ్రమలు ఏర్పాటుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సాధించారని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ మంత్రి టీజీ భరత్ దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వారు కూడా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బైరాపురం పంచాయతీలోని సాయి నగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రజలకు తెలియజేశారు. సాయి నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అన్య విధంగా చూడాలని ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేలు కోరారు అదేవిధంగా నివాస ప్రాంతాలపై 33 కెవి విద్యుత్ లైను ఉండడంవల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిలో ప్రమాదం ఉందని వెంటనే వీటిని నివాసం లేని చోట ఏర్పాటు చేయాలని ప్రజలు ఎమ్మెల్యేని కోరారు. ప్రజలు అడిగిన ఈ సమస్యపై ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ తో సంబంధిత సమస్యను ఫోన్ ద్వారా వెల్లడించారు .ఆ కాలనీలో ఇళ్లపై వెళ్లిన 33 కెవి విద్యుత్ లైన్ ను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. కాలనీలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. దశలవారీగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం బండ్లపల్లి కమ్మవారిపల్లి లో జరిగిన జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బైరాపురం సర్పంచ్ రవి, టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్ ,మండల టిడిపి కన్వీనర్ రామకృష్ణ, వలిపీ శ్రీనివాసులు , మాజీ ఎంపిటిసి సుధాకర్ ,సురేష్, బండ్లపల్లి మాజీ సర్పంచ్ కిష్టప్ప ,టిడిపి నాయకులు చలపతి కిష్టప్ప ,కొత్తచెరువు మాజీ సర్పంచ్ శివప్రసాద్ , లోకనాథ నాయుడు ,శంకరప్ప ఒబిరెడ్డి లక్ష్మీనారాయణ శంకరప్ప కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్ని పమాదం కుటుంబానికి ఆర్థిక సహాయం

**బాపట్ల - నవభూమి :** సమాజ సేవలలో భాగంగా మాజీ సైనికులు అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అందించటం సంతోష దాయకం....రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం సమ్మెట వారి పాలెం గ్రామంలో అగ్నికి ఆహుతి అవ్వటం వలన సర్వం కోల్పోయిన భాదితులు సమ్మెట శ్రీనివాసరెడ్డి గృహాన్ని పరిశీలించి ఆ కుటుంబానికి 12,500/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర మాట్లాడుతూ, సర్వం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది అని తెలియ జేసి, వీలైనంత మంది సహాయం చేయడం వలన బాధితులను ఆదుకోవచ్చు అని పిలుపునిచ్చారు. దేశ సేవ అనంతరం మాజీ సైనికులు సమాజ సేవా కార్యక్రమాలలో కూడా ముందుడటం హర్షించ దగిన విషయం అని తెలియ జేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం లో భాగమైనటు వంటి బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు వారి అసిసియేషన్ అధ్యక్షులు అయినటువంటి పుట్టా ఆదిశేషా రెడ్డి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అందిస్తున్నందుకు బాపట్ల అసోసియేషన్ సభ్యులు అందరికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరుపున అభినందనలు తెలిపారు. అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటున్న ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ పిట్టు నాగంజనేయ రెడ్డి , రెడ్డి సేవా మిత్ర అధ్యక్షులు నంగు గోవర్ధన్ రెడ్డి లను కూడా రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు అభినందించారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర అసోసియేషన్ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా సాంబశివ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.



# పెదవేగి కో-ఆపరేటివ్‌బ్యాంక్ అధ్యక్షులు సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షుడు అనిల్



**దెందులూరు జులై 16 నవభూమి :** దెందులూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో కృషి చేయడంతో పాటు పెదవేగి మండలంలో బీసీలు గౌడ్ సంఘం నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుని పెదవేగి మండలంలో తెలుగుదేశం కూటమి విజయవంతం అవడానికి కీలకపాత్ర పోషించిన తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి , పెదవేగి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాత సత్యనారాయణ కు పెదవేగి కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా పెదవేగి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కన్నాపురం గ్రామానికి చెందిన ఈడుపుగంటి అనిల్ మర్యాదపూర్వకంగా నూతన అధ్యక్షులు తాతా సత్యనారాయణకు బొకే ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు


# ఘనంగా బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ వ్యవస్థాపక దినోత్సవం



**బాపట్ల - నవభూమి :** ఎనిమిది దశాబ్దాలుగా విద్యారంగంలోనూ, వ్యవసాయ రంగంలోనూ విశేష సేవలు అందిస్తున్న బాపట్ల వ్యవసాయ కళాశాల ఆదర్శనీయమైన పాత్రను నిర్వహిస్తుందని నకాసా క్రాప్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జాగర్లమూడి చంద్రశేఖర్ అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా అగ్రి దీక్ష హాలులో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బాపట్ల వ్యవసాయ కళాశాల ఉభయ రాష్ట్రాలలో అనేక ఇతర వ్యవసాయ కళాశాలల ఆవిర్భావానికి స్ఫూర్తిదాయకమైందని అన్నారు. ఇక్కడ వ్యవసాయ విద్యార్థులకు బోధనా సిబ్బంది నేర్పించే నైపుణ్యాల ప్రభావమే ఇందుకు దోహద పడిందన్నారు.పట్టభద్రులైన అనంతరం కేవలం ఉద్యోగ సమపార్థమే దృష్టిగా భావించకుండా పలు వ్యవసాయ పరిశ్రమలను స్థాపించే దిశగా పట్టభద్రులు కృషి చేయాలని తద్వారా వ్యవసాయ ఉద్యోగతను కల్పించేందుకు మరియు సరికొత్త వ్యవసాయ సాంకేతిక ఆవిష్కరణలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి మాట్లాడుతూ ప్రపంచ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు బాపట్ల వ్యవసాయ కళాశాల లోనే బీజం పడిందని, దేశ దేశాలలో తమ వ్యవసాయ సాంకేతిక ప్రతిభను చాటి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రజ్ఞులుగా ఇక్కడి విద్యార్థులు నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెనెటిక్స్ , ప్లాంట్ బ్రీడింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.తుషారకు ఉత్తమ పరిశోధన పత్రాన్ని సమర్పించినందుకు బంగారు పతకాన్ని బహూకరించారు. డాక్టర్ బాలినేని వెంకటేశ్వర్లు మరియు బాలినేని స్వరూప రాణి వెండి పతకాన్ని డి. మంజుష కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ అసోసియేట్ డీన్లను ఘనంగా సత్కరించారు. విశ్వవిద్యాలయ అధికారులు, పూర్వ విద్యార్థులు, పీ.హెచ్.డి మరియు పీజీ విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం సంపదను కాపాడుకోవాల్సిన అవసరం మన అందరిదీ


**కాశినాయన జులై 16 (నవభూమి)** ఆంధ్రప్రదేశ్లోని కొన్ని జిల్లాలలో మాత్రమే పెరిగే అతి విలువైన వృక్షం ఎర్రచందనం అని ఆ మొక్క మన కడప జిల్లాలో ఉన్నదని స్మగ్లింగ్ మరియు అటవీ నిర్మూలన కారణంగా ఎర్రచందనం అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నదని కనుక దీనిని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని పోరుమామిళ్ల ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ అనేది ఒక పెద్ద నేరం దీనికి చాలా త్రీవమైన శిక్షలు ఉంటాయి అలాగే ఎర్రచందనం స్మగ్లింగ్ అడవుల విధ్వంసానికి దారి తీస్తుందని దీని వల్ల పర్యావరణానికి త్రీవ నష్టం కలుగుతుందని ఎర్రచందనం కాపాడుదాం - అడవి తల్లిని రక్షిద్దాం అనే కార్యక్రమమును , పోలీసు కళాజాత కార్యక్రమం ద్వారా కలస పాడు మండలం ఎగువ రామాపురం గ్రామములో బుదవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఎర్ర చందనం నరకడం, రవాణా చేయడం , నేరమన్నారు. ప్రజలు ఎర్రచందనం చెట్లను పకృతి ప్రసాదించిన వరంగా భావించి వాటి జోలికి వెళ్లవద్దన్నారు , కడప నరసరాజు బృందం పాటలు , మరియు , నాటకం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది , గ్రామ టిడిపి నాయకులు , నాయబ్ రసూల్ , (మాజీ డీలర్) , శ్రీనివాసులు రెడ్డి , గ్రామ పెద్దలు , చలపతి రెడ్డి , అంక్కి రెడ్డి , వైఎస్సార్ సిపి నాయకులు తదితరులు , ప్రజలు పాల్గొన్నారు





నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
గురువారం
17 । జులై,2025

## పెదవేగి కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులుగా తాతా సత్యనారాయణ ప్రమాణ స్వీకారం




**దెందులూరు జులై 15 నవభూమి:** దెందులూరు నియోజకవర్గం పెదవేగి గ్రామపంచాయతీలో కోపరేటివ్ సహకార సంఘం బ్యాంకు అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ పెదవేగి కోఆపరేటివ్ సహకార సంఘం బ్యాంక్ ఆవరణంలో దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా కొమ్మిన సతీష్, మరో డైరెక్టర్ గా పోతురాజు రాటాలు లను సొసైటీ కార్యదర్శి ఆర్ ఎస్ వి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవనీయులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలందరికీ మంచి జరిగేలా అన్ని విధాల తాను ఎప్పుడూ మీకు అండగా ఉంటున్నానని చింతమనేని ప్రభాకర్ తెలిపారు. తెలుగుదేశం అంటే క్రమశిక్షణ గల పార్టీ అని,పార్టీ కోసం కష్టపడిన ఏ వ్యక్తిని పార్టీ ఎప్పుడు విడిచిపెట్టదని, తాత సత్యనారాయణ పార్టీ కోసం ఎంతో కృషి చేశారని, అందుకోసం తాతా సత్యనారాయణ ను కో ఆపరేటివ్ సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా నియమించినారు. ఈ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ తో పాటు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం తాతా సత్యనారాయణ జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ పిల్లలకు సైకిళ్లను బహుకరించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఏ అవసరమైన నన్ను కలవచ్చని తాత సత్యనారాయణ అన్నారు.


## మాతృత్వం చాటుకున్న మమతల తల్లి

### అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్‌కు 9 లీటర్ల పాలు ఇచ్చిన ఓ తల్లి




**అనంతపురం జులై 16 నవభూమి** తల్లిపాలు అందక అప్పుడే పుట్టిన ఎందరో నవజాత శిశువులు కన్నుమూస్తున్న నేపథ్యంలో అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఏర్పాటు చేసిన మదర్స్ మిల్క్ బ్యాంక్ ఆయువు పోస్తోంది. తల్లి పాలు లేని, నెలలు నిండకనే పుట్టిన నవజాత శిశువులకు పాలు ఇచ్చేందుకు ఎందరో తల్లులు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. తాజాగా బెంగళూరులో నివాసముంటున్న దర్శి లిఖిత(ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా మేనేజర్) ఇటీవల కాన్పు అయ్యారు. ఆమె తన బిడ్డకు పాలిచ్చిన తరువాత మిగులు పాలను పాలు లేని బిడ్డలకు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. సేకరించిన పాలను ఇంట్లోనే డీ ఫ్రిజ్ లో భద్రపరిస్తూ వచ్చారు. ఆ తరువాత విషయాన్ని అనంతపురం జీజీహెచ్ లో పని చేసే తన అక్క అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలేఖ(గైనకాలజిస్ట్ విభాగం)తో మాట్లాడారు. ఆమె సూచనలతో అనంతలో కొత్తగా ఏర్పాటు చేసిన మిల్క్ బ్యాంక్, ఇక్కడి ఆస్పత్రికి వచ్చే నవజాత శిశువుల గురించి వివరించి, వారికి పాల అవసరాన్ని వివరించారు. అందుకు లిఖిత వెంటనే స్పందించారు. విషయాన్ని అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలతో చర్చించారు. తమ అభిమతాన్ని వివరించారు. ఆ మాతృమూర్తిని ఆహ్వానించారు. భద్రపరచిన పాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ కు బుధవారం తీసుకొచ్చి దానం చేశారు. అందుకు ఆ తల్లి, ఆమె అక్క ను డాక్టర్ హేమలత అభినందించారు. మమతల తల్లికి పుట్టింటి సారేతో సత్కారం ఒకటి కాదు..రెండు కాదు.ఏకంగా తొమ్మిది లీటర్ల పాలను మదర్స్ మిల్క్ బ్యాంక్ కు అందించిన లిఖితను మమతల తల్లిగా ఆర్.ఎం.ఓ గుజ్జుల హేమలత అభివర్ణించారు. ఒక బిడ్డ ఆకలి.. తల్లికి తప్ప మరెవరికీ తెలియదని పేర్కొన్నారు. కొద్ది రోజులుగా సేకరించి భద్రపరచిన పాలను తమ మిల్క్ బ్యాంక్ కు అందజేసిన లిఖితకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని పేర్కొన్నారు. గొప్ప మానవత్వం కలిగి ఉన్న లిఖితకు తమ వంతుగా పుట్టింటి సారే తరహాలో ఆమెకు చీర, సారేతో సత్కరించారు. కార్యక్రమంలో న్యూట్రిషనిస్ట్ సాయిపల్లవి, స్టాఫ్ నర్స్ రమాదేవి, సెక్యూరిటీ గార్డ్ జుబేదా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుష్ వైద్యశాల ఆకస్మిక తనిఖీ



**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం పేరలి ప్రభుత్వఆయుర్వేద వైద్య శాల (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ను కర్లపాలెం ఎంపిడిఓ శ్రీనివాసరావు ఆకస్మికంగా సందర్శించారు. వైద్యశాల లో పరిశుభ్రతను, రోగులకు ఆయుష్ వైద్య సేవలు అందుతున్న తీరును,పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. వైద్యాధికారి డాక్టర్ పాతూరి సిద్దార్ధ పని తీరును ప్రశంసించారు. అంకితభావం కలిగిన వైద్యాధికారులు,సిబ్బంది వలెనే ఆరోగ్యశాఖకు వన్నెపెరుగుతుందని అన్నారు. కొద్దిరోజుల క్రితం ఎన్ ఏ బి హెచ్ ఆమోదం పొందటం వైద్యాధికారి, సిబ్బంది కృషి వలెనే సాధ్యమైందన్నారు. ప్రతి గది తిరిగి పరిశీలించి విషయాలు అడిగి తెలుసుకొన్నారు, సిబ్బంది హాజరు పుస్తకం,స్టాక్ పరిశీలించారు,ఓపి వివరాలు అడిగి తెలుసుకున్నారు వైద్యశాల అంతా కలియ తిరిగి కొన్ని ఆయుర్వేద మందులు అవి పనిచేస్తున్న తీరు అవి ఎలా తయారవుతాయని కుతూహలంగా అడిగి తెలుసుకొని, ఒపీ లో రోగులు తో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేసారు. ప్రభుత్వ నిర్దేశాలని తుచా తప్పకుండ చేరుకోవాలని సూచించారు..హెర్బల్ గార్డెన్ ను చూసి అబ్బురపడ్డారు. యోగాంధ్రకార్యక్రమం లో ఆయుష్ పాత్ర కీలకమైందని, కర్లపాలెం మండలంలో ఆయుష్ శాఖ సహకారం అద్భుతమన్నారు.

## ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి



**మాడుగుల జులై 17 నవభూమి :** మండలంలోని శివారు గ్రామాలైన తుమ్మలపాలెం గ్రామాల్లో గిరిజనులతో మంగళవారం సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ప్రచార కార్యదర్శి తవ్వా సన్యాసి శెట్టి ఆధ్యాత్మిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ రక్షణకు , హిందూ సంస్కృతి సంప్రదాయాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.అనంతరం గ్రామంలో చీరలు , వేంకటేశ్వర స్వామి పాదాలు కలిగిన పోటోలు , ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనంను కలిసిన ఖాదర్ పూర్ టిడిపి నాయకుడు అన్నవరపు నారాయణరెడ్డి

**మర్రిపాడు-నవభూమి:** మండల కేంద్రమైన మర్రిపాడు పలు అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి బుధవారం పర్యటన సందర్భంగా మంత్రి ఆనం ను భీమవరం సొసైటీ మాజీ చైర్మన్ చిన్నారెడ్డి టిడిపి నాయకుడు అన్నవరపు నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సన్మానించారు



# ఈ ఎమ్మెల్యే, షాడో ఎమ్మెల్యే మాకొద్దు అంటున్న కార్యకర్తలు

- ◆ కణంపల్లి ప్రసాద్ పై అక్రమ కేసు పెట్టడంతో విజయవాడ టిడిపి కార్యాలయంలో ఆందోళన
- ◆ టిడిపి అగ్ర నేతలు చంద్రబాబు, నారా లోకేష్‌లకు పలువురు ఫిర్యాదులు
- ◆ టిడిపి నేత నారా లోకేష్ ఎమ్మెల్యే పై తీవ్ర ఆగ్రహం





**అనంతపురం జులై 16 నవభూమి బ్యూరో:** శింగనమల నియోజకవర్గానికి దేశంలోనే మంచి గుర్తింపు ఉంది. ఈ నియోజకవర్గానికి చెందిన ఎంతోమంది వ్యక్తులు దేశ ఉన్నత స్థానాలకు ఎదిగారు. గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి స్థాయి నుండి దేశ అత్యున్నత పదవి అయినా రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు. అలాగే శింగనమల నియోజకవర్గమంటే విప్లవాలకు పుట్టినిల్లు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో తరిమెల నాగిరెడ్డి అనే వ్యక్తి విప్లవాలకు మారుపేరుగా నిలిచారు. నీతి నిజాయితీ నిబద్ధతకు మారుపేరుగా నిలిచిన వ్యక్తి తరిమెల నాగిరెడ్డి. అలాంటి ఎంతో మంది గొప్ప మహానుభావులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లిన ఘనత శింగనమల నియోజకవర్గానికే దక్కుతుందని చెప్పవచ్చు. అయితే ప్రస్తుతం శింగనమల రాజకీయాలు చాలా ఘోరంగా తయారు అయ్యాయి. 2019లో శింగనమల నియోజవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున తొలిసారిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారు శ్రావణి శ్రీ పోటీ చేశారు. వైసీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా జొన్నలగడ్డ పద్మావతి పోటీ చేశారు. బండారు శ్రావణి పై సాధారణ ఎన్నికల్లో 46వేల 500 ఓట్లతో భారీ మెజార్టీతో వైసీపీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి విజయం సాధించారు. 2019 నుంచి 2024 వరకు బండారు శ్రావణి శ్రీ శింగనమల టిడిపి ఇన్చార్జిగా ఉన్నారు. ఆమె ఇన్చార్జిగా ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలలో మూడు సంవత్సరాలు పాటు హైదరాబాదులోనే నివాసం ఉన్నట్లు ఆ నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. కరోనా సమయంలో కూడా బండారు శ్రావణి శ్రీ అందుబాటులో లేకపోవడంతో శింగనమల నియోజవర్గానికి చెందిన తెలుగుదేశం నేతలు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ప్రస్తుతం అధికార ప్రతినిధిగా ఉన్న ఆలం నరసా నాయుడును గార్లదిన్నె మండలానికి చెందిన ముంటిమడుగు కేశవరెడ్డిని నియోజకవర్గ దిసభ్య కమిటీ సభ్యులుగా అధిష్ఠానం బరిలోకి దింపడం జరిగింది. ఇప్పటికి కూడా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసా నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి దిసభ్య కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి, దిసభ్య కమిటీ సభ్యులు మధ్య వర్గ విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల టిడిపి మండల కన్వీనర్లను, మండల స్థాయి కమిటీలను, గ్రామస్థాయి కమిటీలను ఎంపిక చేయాలని టిడిపి అధిష్టానం ఆదేశాలు జారీ చేయడంతో మండల కమిటీలు అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో నాలుగు రోజులపాటు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పదవులు ఎంపిక చేస్తున్న సమయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి వర్గీయులు దిసభ్య కమిటీ సభ్యుల వర్గీయుల మధ్య గొడవలు తారాస్థాయికి చేరాయి. బూతు పదాలతో ఒకరినొకరు తిట్టుకున్నారు. ఈ వీడియోలు అన్ని సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి. ఇటీవల శింగనమల మండల కేంద్రంలో మండల కన్వీనర్ పోస్టుకు ఇరువర్గీయులు తీవ్రంగా గొడవపడ్డారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఏ నియోజకవర్గం లో లేనివిధంగా శింగనమల నియోజవర్గంలో రాజకీయాలు చాలా అధ్వానంగా తయారు అయినట్లు పలువురు బాహాటంగా చర్చించు కుంటున్నారు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఒక డిక్టేటర్ల వ్యవహరిస్తున్నారని ఒంటెద్దు పోకడలతో వెళ్తున్నారని శింగనమల నియోజవర్గానికి చెందిన టిడిపి వర్గీయులే చర్చించుకోవడం విశేషం. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళ అయినా తల్లి బండారు లీలావతి బిసి సామాజిక వర్గానికి చెందిన మహిళ. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అయినా ,తల్లి బండారు లీలావతి దే పెత్తనం. బండారు లీలావతి షాడో ఎమ్మెల్యేగా తయారయ్యి నియోజవర్గంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలు పత్రికల్లోనూ, పలు మీడియా మాధ్యమాలలోను, సోషల్ మీడియాలోనూ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆమె తల్లి లీలావతి గురించి ప్రసారం అవుతూనే ఉంటాయి. ఎన్నికల ముందు ఎమ్మెల్యే ఆమె తల్లి ఇద్దరూ టిడిపి కార్యకర్తలే మాకు సర్వస్వం అని చెప్పి 2024లో ఓట్లు వేయించుకున్న తర్వాత టిడిపి కార్యకర్తలపైనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గార్లదిన్నె మండలం కణంపల్లి గ్రామానికి చెందిన కణంపల్లి ప్రసాద్ తమ కుటుంబం కొన్ని ఏళ్ల నుండి టిడిపిలో ఉన్నామని తమ తండ్రి తమ కుటుంబ సభ్యులు కూడా టిడిపి తోనే ఉన్నట్లు చెబుతూ వస్తున్నారు. గత 30 సంవత్సరాల నుంచి తమ కుటుంబం టిడిపి పార్టీతోనే ఉన్నామని పలుమార్లు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, టిడిపి నేత నారా లోకేష్ తో ఫోటోలు దిగిన ఆధారాలు కూడా ఉన్నాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేగా బండారు శ్రావణి ఎన్నిక అయిన తర్వాత టిడిపి పార్టీ కోసం తాను ఎంతో కృషి చేశానని తనకు న్యాయం చేయాలని పలుమార్లు ఎమ్మెల్యేను కోరినట్లు తెలుస్తోంది. తనకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు ఇవ్వాలని పలుమార్లు ఎమ్మెల్యే, ఎమ్మెల్యే తల్లిని కోరగా కణంపల్లి ప్రసాదుకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు ఇవ్వలేదని ఎమ్మెల్యే తల్లి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై కణంపల్లి గ్రామానికి చెందిన దళితుడైన కణంపల్లి ప్రసాద్ తనకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ ఇవ్వలేదని అనంతపురం నగరంలోని అరవింద నగర్లో ఎమ్మెల్యే నివాసం వద్ద ఆందోళనకు దిగారు. తర్వాత కణంపల్లి ప్రసాద్ తనకు అన్యాయం జరిగిందని మీడియాతో కూడా వాపోయాడు. అలాగే తనకు అన్యాయం జరిగిందని విజయవాడలోని టిడిపి కేంద్ర కార్యాలయం వద్ద కణంపల్లి ప్రసాదు, అతని భార్య, పిల్లలతో ఎమ్మెల్యే అన్యాయం చేసిందంటూ ఫ్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కణంపల్లి ప్రసాద్ నెల కిందట ఎమ్మెల్యే శ్రావణి తనకు అన్యాయం జరిగిందని అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి, అనంతపురం జిల్లా ఇన్చార్జ్ మంత్రి టీజీ భరత్ కు ఎమ్మెల్యే ముందే ఫిర్యాదు చేశారు. దీంతో కణంపల్లి ప్రసాదును పోలీసులు మంత్రి దగ్గరకు వెళ్లకుండా అడ్డుకున్నట్లు తెలుస్తోంది. ఇలా పలుమార్లు దళితుడైన కణంపల్లి ప్రసాద్ ఎమ్మెల్యే పై అనంతపురం జిల్లా ఎస్పీకి, కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే తల్లి బంధువులకే నియోజకవర్గంలో పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే తల్లి సామాజిక వర్గానికి చెందిన వారినే 6 మండలాల్లో నియమించుకున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యే తల్లి బండారు లీలావతి ఇటీవల పలు సందర్భాల్లో ఆమెకు ఎటువంటి హక్కులు లేకున్నా అధికారులను తాను ఎమ్మెల్యే తల్లి నట్టు ఆదేశాలు జారీ జేస్తూ వారిపై పెత్తనం చలాస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ఓ మహిళ తాసిల్దార్ను అసభ్య పదజాలంతో ఎమ్మెల్యే వర్గీయులు దూషించడంతో నియోజకవర్గంలోని దళిత సంఘాల నాయకులు ఆందోళనకు దిగినట్లు సమాచారం అందుతోంది. టిడిపి అధినేత చంద్రబాబుకు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ఎమ్మెల్యే శ్రావణి పై పలువురు ఫిర్యాదు చేయడంతో టిడిపి నేత మంత్రి నారా లోకేష్ ఫుల్ కోటింగ్ ఇచ్చినట్లు సమాచారం అందుతోంది. ఇప్పటికైనా టిడిపి అధిష్టానం చొరవ తీసుకొని ఎమ్మెల్యే పై, ఎమ్మెల్యే తల్లిపై చర్యలు తీసుకోవాలని నియోజవర్గంలోని పలువురు కోరుతున్నారు.








## డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

- ◆ జీవో ఎం.ఎస్ నెం.77 విడుదల



**అనంతపురము, జులై 16 నవభూమి :** వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారని, కావున జిల్లాలోని అక్రిడిటేషన్లు కలిగి ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/- %ఆఆ.ఎటఎం.ఖజూ.స్రశీజ.అఅ% వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి ఐ.ఎ.ఎస్ తెలిపారు. %ఎముఎ శీట ాఎఎశీబత్: 8342-00-120-01-03-001-001,ణఖా జశీఎవ: 2703 0802 003 ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న అక్రిడిటేషన్ కార్డు జిరాక్స్, పాత హెల్త్ కార్డ్ జిరాక్స్ కాపీలను నగరంలోని కృషి భవన్, రైతు బజార్ సమీపంలోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వారి కార్యాలయంలో పనివేళలలో అందజేయాల్సిందిగా వారు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (%జుఎూ%) తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని తెలిపారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.


## చీరాల నియోజకవర్గ కూటమి పార్టీ నేతల విస్తృత సమావేశం!



**బాపట్ల - నవభూమి :** చీరాల కిరాణా మర్చంట్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో జరిగిన చీరాల నియోజకవర్గ కూటమి పార్టీ నేతల విస్తృత స్థాయి సమావేశంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు , లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ కొలుసు పార్థసారథి , చీరాల ఎమ్మెల్యే యం.యం. కొండయ్య , బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , సమక్షంలో కూటమి పార్టీల బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజలకు చేరవేయడంపై శ్రేణులకు తెన్నేటి కృష్ణప్రసాద్ దిశానిర్దేశం చేశారు .

## స్టాక్ బోర్డు పెట్టం అంతా మా ఇష్టం

**అనంతసాగరం - నవభూమి :** అనంతసాగరం మండల పరిధిలోని రైతులు రెండవ పంటకు సరిపడి యూరియా స్థానిక సొసైటీ, అగ్రికల్చర్ అధికారులు సమకూర్చడంలో విఫలమయ్యారని స్థానిక సిపిఎం మండల నాయకులు అన్వర్ బాషా దెయ్యబెట్టారు.స్థానిక సొసైటీ అధికారులు మా ఇష్టం మనల్ని ఎవరు అడిగేది అనే రీతిలో వ్యవహరించడం సోచనయమన్నారు. సొసైటీ ఆఫీస్ వద్దకు రైతులను రప్పించి ,ఆధార్ కార్డులు నమోదు చేసుకుని యూరియా ఇవ్వకపోగా ఎలాంటి సమాధానం ఇవ్వకుండా ఆఫీసుకు తాళాలు వేసి బయటకు పోవడం రైతులపై నిర్లక్ష్యం కొట్టిచ్చినట్లు కనిపిస్తుందని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. స్టాక్ పాయింట్ కి వచ్చే యూరియా రాత్రికి రాత్రే బడా రైతులకుఅందజేయడం పరిపాటిగా మారిందని రైతులకు బుకాయించి ఆధార్ నమోదు చేసుకున్న నాలుగు రోజులు అయినప్పటికీ ఆఫీస్ చుట్టూ తిప్పడం రైతుల అసహనానికి గురి చేస్తున్నదని సిపిఎం పార్టీ నాయకులు తెలిపారు. రోజుకు ఎన్ని లారీల యూరియా వస్తుందో,ఎంత మంది రైతులకు ఇస్తున్నారో స్టాక్ బోర్డు బయటపెట్టాలన్నారు.యూరియా స్టాక్ వివరాలు బయట పెట్టకుండా అంతా వారి ఇష్ట ప్రకారం నడుచుకోవడం రైతులకు మోసం చేయడం కాదా అని ఆగ్రహిస్తూ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు రోడ్డు పై బైఠాయించి రాస్తా రోకో నిర్వహించారు. రైతులకు యూరియా ఇచ్చే వరకు రోడ్డు మీద నుంచి వెళ్లమని రైతులు భీష్మించి కూర్చున్నారు. అనంతరం మండల అగ్రికల్చర్ ఆఫీసర్, సొసైటీ వారు వచ్చి ఆఫీస్ తాళాలు తీసి రైతులకు యూరియా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు, స్థానికులు పాల్గొన్నారు.





### సావిశెట్టిపల్లె రైతు సేవ కేంద్రంలో

## బిందు సేద్య పద్ధతిలో పామ్ ఆయిల్ సాగు

- ◆ ప్రతి రైతు స్వదినియోగం చేసుకోవాలి పోరుమామిళ్ళ ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి
- ◆ ఎరువుల యాజమాన్యం అనే అంశంపై అవగాహన





**కాశినాయన జులై 16 (నవభూమి)** కాశినాయన మండలం సావిశెట్టిపల్లె రైతు సేవ కేంద్రం లో ఉద్యాన శాఖ , కడప వారి సౌజన్యంతో రైతులకి బిందు సేద్య పద్ధతిలో పామ్ ఆయిల్ సాగు, ఎరువుల యాజమాన్యం అనే అంశంపై బుదవారం అవగాహన కార్యక్రమ%శీ% నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఉద్యనాధికారి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ పోరుమామిళ్ల, బ్రహ్మంగారిమఠం మండలాలతో పాటు కాశినాయన మండలం ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని , సాంప్రదాయ పంటలు వేసి విసిగిపోయిన రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేపట్టవచ్చునని తెలిపారు . దళారి వ్యవస్త లేకుండా నేరుగా కంపెనీ కి పంట ఉత్పత్తులను నేరుగా అమ్ముకోవడం, చెదపీడల బెడద తక్కువ, తక్కువ కూలీలతో ఈ పంటను సాగు చేపట్టుకోవచ్చునని తెలిపారు. ఆయిల్ పామ్ పంటని నాటుకొనే రైతులకి పూర్తి రాయితీ పై మొక్కలని అందివ్వటంతోపాటు , 4 సంవత్సరాల వరకు పంట పెంచుకొనుటకి, అంతర పంటల సాగుకి కూడా ఆర్థికంగా తోడ్పాటు ఇస్తుందని తెలిపారు. 4 వ సంవత్సరం నుండి పంట దిగుబడి ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. బోర్ వున్న ప్రతి రైతు డ్రిప్ పరికరాలను అమర్చుకొని , పంటల సాగు చేపట్టాలని కోరారు.తదుపరి నేటఫీమ డ్రిప్ కంపెనీ ప్రతినిధి అమర్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్, అరటి లాంటి వాణిజ్య పంటలను బిందు సేద్య పరికరాలను అమర్చుకొని , డ్రిప్ పద్ధతిలో నీటిలో కరిగే ఎరువలను నేరుగా పంటకి అందివ్వడం ద్వారా నీరు, ఎరువుల ఆదా చేయడమే కాకుండా , కరెంట్ ను, పంట పెట్టుబడి తగ్గించుకోవచ్చునని తెలిపారు . 5 ఎకరాల లోపు రైతులకి 90%, 10 ఎకరాల పై బడిన రైతులకి 50% రాయితీపై డ్రిప్ పరికరాలను ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల రైతులు స్వదినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఇంకా మైక్రో ఇరిగేషన్ ఏరియా అధికారి మహేష్, ఆయిల్ పామ్ సువేన ఆగ్రో ఇండస్ట్రీస్ కంపెనీ ప్రతినధి కొండ రెడ్డి, రైతులు పాల్గొనటం జరిగినది



# జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కొట్టే వెంకటేశ్వర్లు

**నెల్లూరు,జూలై 16,(నవభూమి)::**నెల్లూరు జిల్లాలోని సీతారామపురం మండలం,సోంపల్లి గ్రామంకి చెందిన సురేష్ అనే జనసైనికుడు సి. ఎస్.పురం నుండి సీతారామపురం వస్తుండగా మార్గం మధ్యలో ప్రమాదవశాత్తు గత కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగినది.ఈ విషయాన్ని ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ పిటిసి కొట్టె వెంకటేశ్వర్లు తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి.. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనసేన పార్టీకి చెందిన సురేష్ అనే జనసైనికుడిని కోల్పోవడం చాలా బాధాకరమని,పవన్ కళ్యాణ్ అంటే ఎంతో అభిమానంతో తన ఇంటి మీద కూడా పవన్ కళ్యాణ్ చిత్రాల పేర్లు రాసుకోవడం జరిగిందని,పవన్ కళ్యాణ్ అంటే ఎంతో అభిమానం ఉన్న జనసైనికున్ని కోల్పోవడం ఎంతగానో కలిచి వేసిందని అన్నారు.సురేష్ అనే సైనికుడికి ఐదు మంది ఆడబిడ్డలని తెలియడం ఎంతగానో బాధకు గురి చేసిందని తెలిపారు.వారి కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని, ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబానికి,ఐదుగురు ఆడ బిడ్డల భవిష్యత్తుకు సహాయం అందేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఆల్లూరి రవీంద్ర,మండల అధ్యక్షులు పాలిశెట్టి శ్రీనివాసులు,ఉదయగిరి మండల అధ్యక్షులు కల్లూరి సురేంద్ర రెడ్డి,జనసేన నాయకులు భాస్కర్,రమేష్,సురేష్,ఆదమ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉప్పాల హారికను పరామర్శించిన జడ్పీ చైర్మన్ గిరిజమ్మ





**అనంతపురం జూలై 16 నవభూమి :**ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర మీటింగ్ కో-ఆర్డినేటర్ తలసీల రఘురాం ఆధ్వర్యంలో, కృష్ణా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మీద, ఇటీవల కూటమి నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ వారికి సంఘీభావం తెలియజేయడానికి, ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పీ చైర్ పర్సన్లు, కృష్ణా జిల్లా పెడన మండలములోని హారిక స్వగ్రామమైన కూడూరు గ్రామము నందు నిర్వహించిన సంఘీభావ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొని, వారిని పరామర్శించి సంఘీభావం తెలియజేశారు. రాష్ట్ర జడ్పీ చైర్ పర్సన్లు అందరూ వారికి అండగా ఉంటామని, అధైర్య పడవద్దని తెలియజేశారు. అనంతరం చైర్ పర్సన్ మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయింది అని, బీసీ వర్గానికి చెందిన మహిళా ప్రజా ప్రతినిధి పై దాడి జరగడం చాలా దురదృష్టకరమని, ప్రజాప్రతినిధి విషయంలోనే ఇలా ఉంటే, రాష్ట్రంలో సామాన్య మహిళలు, ఆడ వారి రక్షణ ఏవిధంగా ఉందో మనకు అర్థం అవుతుందని, దీనికి కూటమి ప్రభుత్వం పూర్తి భాధ్యత వహించి, ఆ దాడికి కారకులైన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘీభావ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పీ చైర్ పర్సన్లు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**మంత్రి డోల ఆంజనేయస్వామి**



**అమలాపురం. జూలై 16.(నవ భూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడిలంక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర బాలికల పాఠశాలలను బుధవారం. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోల బాల ఆంజనేయస్వామి సందర్శించి విద్యార్థిని విద్యార్థులను అన్ని విషయాలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు తరగతి గదులు సరిపోవటం లేదని విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు అవసరమైన అదనపు తరగతి గదులను వెంటనే మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు హామీ ఇవ్వడంతో విద్యార్థినీ విద్యార్థుల్లో ఆనంద ఉత్సవాల్లో అవధులు లేవు. వసతి గృహాలలో వసతులు మెనూ ఆహార నాణ్యత పరిశుభ్రత సురక్షితమైన త్రాగునీరు సరఫరా విద్యా బోధన తదితర అంశాలపై ముఖాముఖిగా విద్యార్థులను అడిగి తెలుసుకుని అనంతరం అధికారులను ఆరా తీశారు బాలికల వసతిగృహం జ్ఞాన మందిరం వద్ద 20 లక్షలతో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తదుపరి క్రీడా ప్రాంగణం నందు బాస్కెట్ బాల్ . కోర్టు 15 లక్షలతో ప్లేగ్రౌండ్ నిర్మాణానికి 24 లక్షల తో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి మంత్రి డోల ఆంజనేయస్వామి ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు కలసి శంకుస్థాపన చేశారు.అనంతరం నల్లిమిల్లి గ్రామంలో ఎంపీ హరీష్ ఎమ్మెల్యే ఆనందరావు తో కలిసి 15 లక్షలతో అంబేద్కర్ స్టడీ సర్కిల్లో పరిపాలనా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల నిర్వహణకు అన్ని విధాల అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని రకాల వసతులను చేకూర్చుతుందని వాటిని సద్వినియోగం చేసుకుని విద్య. తోపాటు అన్ని రంగాలలోనూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉత్తమ పౌరులుగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు .అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు .ఆర్డిఓకే మాధవి. తహసిల్దార్ నరసింహారావు. టిడిపి నాయకులు మెట్ల రమణబాబు. తదితరులు పాల్గొన్నారు.






## మంత్రాలయం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి

# నెంబర్ వన్‌గా నిలుపుతా

- కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం
- ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి





**కోసిగి.జులై16 (నవభూమి)** స్వర్ణ మంత్రాలయం విజన్2047 లక్ష్యం గా పెట్టుకొని మంత్రాలయం నియోజకవర్గన్ని అభివృద్ధి చేసి నెంబర్ వన్ గా నిలిపి డబల్ ఇంజన్ సర్కార్ అంటే ఎలా ఉంటుందో చూపిస్తా నని మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు.బుదవారం కోసిగి మండల పరిధిలోని సాతనూర్ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మండల నాయకులు, స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే సాతనూరు గ్రామ అభివృద్ధి లక్షల రూపాయలు ఖర్చు చేసి నట్లు తెలిపారు. ప్రజాసేవ తనకు కొత్తఏమి కాదని ఊహించిన దానికంటే ఎక్కువ మన నియోజకవర్గంను అభివృద్ధి చేసి చూపిస్తా నని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పులికనుమ మూగులదొడ్డి పంపహౌస్ ల నుండి తుంగభద్ర నీటిని పులికనుమ , మూగలదొడ్డి జలాశయాల్లో నీటిని నింపడానికి పూజలు నిర్వహించి పంపింగ్ ను ప్రారంభించారు. దీని వలన ఈ ఖరీఫ్ లో 3793 ఎకరాల రైతులకు సాగునీరు అందుతుందని రాఘవేంద్ర తెలిపారు.రైతుల సంక్షేమమే, మా కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకులు పల్లెపాడు రామిరెడ్డి, జ్ఞానేశ్, తోవి రామకృష్ణ, సొసైటీ చైర్మన్ నాడిగేని అయ్యన్న,చింతలగేని నర్సారెడ్డి,వక్రాని వెంకటేశులు, నాడిగేని తాయన్న, హెూలాగుండా కోసిగయ్య, సాతనూర్ కోసిగయ్య, గ్రామ నాయకులు వెంకటేశ్వర్లు, బిటి నాగేంద్ర, , రామిరెడ్డి, ముదుకప్ప, నజీర్ రాజు, ప్రభు, ఈ రన్న, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకును రాష్ట్ర ప్రభుత్వమే

# కొనుగోలు చేయడం ఇదే తొలిసారి

- పొగాకు, కోకో, మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం
- పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు గొట్టిపాటి, అచ్చెన్న







**బాపట్ల - నవభూమి :** పొగాకు రైతులకు బాసటగా నిలిచేందుకు అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలిసి బుధవారం ప్రారంభించారు. రైతులు తీసుకొచ్చిన నల్లబర్లీ పొగాకును ఇరువురు మంత్రులు పరిశీలించారు. అనంతరం సంతమాగులూరు నూతన మార్కెటింగ్ యార్డు కమిటీ ఛైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార మహెూత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... కమిటీ సభ్యులు పదవులను అలంకరణగా భావించకుండా.. బాధ్యతగా తీసుకొని ప్రజల కోసం పని చేయాలని కోరారు. రాష్ట్రంలో ఈ ఏడాది పొగాకు, కోకో, మామిడి అధిక దిగుబడి వచ్చాయి. దీంతో రైతులకు మార్కెట్ లో సరైన ధర దక్కలేదు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పొగాకు కొనుగోలు కోసం ప్రభుత్వం రూ. 270 కోట్లు కేటాయించింది. దేశ చరిత్రలో పొగాకు కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టడం ఇదే తొలిసారి. మామిడికి కిలోకు రూ. 4 ఇచ్చి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంది." అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఒక్క సంతకంతో రూ. 3వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచడంతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కేవలం పెన్షన్ల కోసమే రూ.33,000 కోట్లు వెచ్చిస్తోందని స్పష్టం చేశారు. దీపం పథకంతో ఉచిత గ్యాస్ అందించడంతో పాటు ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్నికూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. తల్లికి వందనంలో భాగంగా రూ.15,000 తల్లుల ఖాతాల్లో జమ చేసామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అచ్చెన్నాయుడుతో కలిపి వైసీపీ ప్రభుత్వంపై అలుపెరగని పోరాటం చేశామని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. 18 మంది టీడీపీ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రజల పక్షాన 154 మందితో ఐదేళ్లు పోరాడామన్నారు. 70 శాతం పూర్తయిన పోలవరాన్ని జగన్ ఐదేళ్లు పట్టించుకోలేదని తెలిపారు. దీంతో పోలవరం వ్యయం నేడు రెట్టింపు అయ్యిందని విమర్శించారు. వెయ్యి మెగావాట్ల పోలవరం విద్యుత్ కేంద్రాన్ని నిర్లక్ష్యం చేసి నాశనం చేసినట్లు విమర్శించారు. జగన్ రెడ్డి మాటలు విని వైసీపీ కార్యకర్తలు బెట్టింగ్లల్లో ప్రాణాలు తీసుకున్నారని అన్నారు. వారి పరామర్శ కోసం జగన్ రెడ్డి రోడ్డు మీదకు వస్తున్నాడని ఎద్దేవా చేశారు. సొంత కారు కింద పల్నాడు ప్రాంత కార్యకర్త పడినా... పక్కన పడేసి వెళ్లిపోవడం, ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డి బాధ్యతను తెలియజేస్తుందని చెప్పారు. ఎవరు సీఎంగా ఉంటే అందరికీ మంచి జరుగుతుందో ప్రజలకు తెలుసని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అద్దంకి నియోజకవర్గంలో సుమారు రూ.3 కోట్లకు పైగా వెచ్చించి కాలువలకు మరమత్తులు చేపట్టామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి పరిధిలో రైతులు ఎక్కువగా ఎన్ఎస్పీ కెనాల్ పైనే ఆధారపడి ఉన్నారని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో పూడికను కూడా తీయలేదన్న గొట్టిపాటి... కూటమి ఏడాది పాలనలోనే అద్దంకి నియోజకవర్గంలో మైనర్లతో మేజర్లకూ మరమత్తులు చేసి వ్యవసాయ సీజన్ లో రైతులకు ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకు అనర్హుడు.జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకు అనర్హుడని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. సంతమాగులూరు పొగాకు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వైసీపీ హయాంలో తనను, చంద్రబాబు నాయుడుని కక్ష కట్టి మానసికంగా హింసించి జైలుపాలు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం తయారు చేసింది, అమ్మింది కూడా జగనే అన్నారు. మద్యం కుంభకోణం ద్వారా రూ.32 వేల కోట్లు దోచుకున్నారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. అధిక దిగుబడి పంటల విషయంలో అన్నదాతలు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. పొగాకు అధిక దిగుబడి, బర్లీ పొగాకు విషయాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన దృష్టికి తీసుకు రాగానే సీఎం చంద్రబాబుకు చెప్పానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వెంటనే పొగాకు కొనుగోళ్లకు రూ.270 కోట్లు విడుదల చేశారన్నారు. అదే విధంగా కోకో పంటకు అదనంగా రూ.50, మామిడి పంటకు అదనంగా రూ.4 ఇచ్చి రైతులకు ఇబ్బంది లేకుండా వారిని ఆదుకుని.. పంట కొనుగోలుకు ఉన్న ఇబ్బందులను తొలగించామన్నారు. అదే విధంగా మంత్రి గొట్టిపాటి తన దృష్టికి తీసుకువచ్చిన గోడౌన్లు, మిర్చి యార్డ్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు ఏఎంసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి



**ఆత్మకూరు నవభూమి జూలై 16** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయని ప్రజల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి కారణమని ఏఎస్పేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఖాజామీయా, ఆత్మకూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాకిచర్ల వీర ప్రతాప్( బాబు) తెలిపారు. ఏఎస్ పేట పంచాయతీ పరిధిలో హరిజనవాడ, దర్గా సెంటర్ లో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమమును నిర్వహించారు.గౌరవనీయులు దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి గిరి నాయుడు నాయకత్వంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ డాక్టర్ ఖాజామీయా మాజీ ఏఎంసీ డైరెక్టర్ వాకిచర్ల బాబు(వీర ప్రతాప్), బూత్ లెవెల్ ఏజెంట్ సయ్యద్ షఫీ ,మైనార్టీ నాయకులు షేక్ నజీర్ అహ్మద్ , సయ్యద్ అస్మత్ షేక్ మస్తాన్ , సయ్యద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే కార్యక్రమం 21 నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**

**బాపట్ల - నవభూమి :** బంగారు కుటుంబాల నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే కార్యక్రమం ఈనెల 21వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి4 కార్యక్రమం అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. పి4 విధానంలో నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే నిర్వహించే ఉద్యోగులకు ఈనెల 14 నుంచి 17 తేదీ వరకు శిక్షణలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. శిక్షణలు ముగియగానే సర్వే ప్రారంభించాలన్నారు. ఆగస్టు 7 నుంచి 10వ తేదీ వరకు బంగారు కుటుంబాల అదనపు చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలన్నారు. బంగారు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శిలు బాటలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక సహాయ సహకారాలు అందించడమే గాకుండా, సంక్షేమ పథకాలు వారికి వర్తింప చేయాలన్నారు. ఆ కుటుంబాలలోని యువత నైపుణ్యాల అభివృద్ధి, జీవనోపాధి బాధ్యత మార్గదర్శిలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగమేళాలు, కెరియర్ గైడెన్స్ ఇచ్చేలా మార్గ నిర్దేశం చేయాలన్నారు. బంగారు కుటుంబాలు ఆర్థికంగా ఎదిగినట్లు నిర్ధరించడానికి 523 అంశాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. నాణ్యమైన సేవలు అందించలేని మార్గదర్శిలను తొలగించాలన్నారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శిల అనుసంధాన ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాలకు అందుబాటులో ఉన్న వనరులు, సద్వినియోగం చేసుకునే అంశాలపై పూర్తిస్థాయిలో చైతన్యం తీసుకురావాలన్నారు. సమాజంలో అత్యధిక ధనికులుగా ఉన్నవారు అందించే ఆర్థిక సహాయం పరిమితి అధికంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించడం, వనరులను సమకూర్చే ప్రక్రియ వేగంగా చేయాలని పి4 విధానం రాష్ట్ర కమిటీ సభ్యులు సంతోష్ చెప్పారు. నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే పక్కాగా నిర్వహించాలన్నారు. మార్గదర్శిలు దత్తత తీసుకున్న అంశాలపై ఎప్పటికప్పుడు బంగారు కుటుంబాలకు సమాచారం అందిస్తామన్నారు. మార్గదర్శిల నుంచి సహాయం అందిన వెంటనే సంబంధిత సమాచారాన్ని ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. కె.పి.ఐ.సి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఏపీ టి ఎఫ్ ఆర్ 1.54 శాతం ఉండగా, పెరుగుదల సాధారణ స్థాయికి చేరేలా అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో సిపిఓ షాలేంరాజు, డియర్ శ్రీనివాసరావు, నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పక్కాగా ఉండాలి

**అనంతపురం, జులై 16 నవభూమి బ్యూరో** జిల్లాలోని అన్ని పరిశ్రమలలో భద్రతా ప్రమాణాల అమలు పక్కాగా ఉండాలని, ఎక్కడా ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ మీటింగ్ ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలలో కార్మికుల భద్రత అనేది చాలా ముఖ్యమైనదన్నారు. జిల్లాలో 4 అత్యంత ప్రమాదకర రసాయనాలు కలిగిన పరిశ్రమలు, మరో 7 సాధారణ ప్రమాదకర రసాయనాలు కలిగిన పరిశ్రమలు కలిపి మొత్తం 11 పరిశ్రమలు ఉండగా, అన్ని పరిశ్రమలను 15 రోజుల్లోపు ఫ్యాక్టరీస్, పరిశ్రమల శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, జిల్లా ఫైర్ అధికారి, తదితర శాఖల అధికారులు తనిఖీ చేసి నివేదిక అందించాలన్నారు. ఇప్పటివరకు అన్ని పరిశ్రమలను ఎందుకు తనిఖీ చేయలేదని ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్, ఇతర శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. 15 రోజుల్లోపు ఖచ్చితంగా తనిఖీలు నిర్వహించి నివేదికలను ఎక్సెల్ ట్రాక్ షీట్ లో పూర్తి వివరాలను అందజేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదని ఆదేశించారు. ప్రమాదం జరిగినప్పుడు ఎగ్జిట్ ప్లాన్ పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. అన్ని పరిశ్రమల్లోనూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, అన్ని చోట్లా లీకేజీ లింక్డ్ సైరన్ ఏర్పాటు కావాలన్నారు. 45 రోజులకు ఒకసారి డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ మీటింగ్ ని తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఆయా పరిశ్రమలలో ప్రమాదకర రసాయనాలపై కార్మికులకు అవగాహన కల్పించాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భద్రతపై ప్రతి ఒక్క కార్మికునికి తెలియజేయాలన్నారు. పరిశ్రమలలో రసాయనాలు లీక్ అయితే సంబంధిత రెవెన్యూ, పోలీస్ స్టేషన్ కి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కి, ఫ్యాక్టరీల శాఖ తదితరులకు సత్వరమే సమాచారం అందేలా అనుసంధాన వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. లోకల్ ఇన్సిడెంట్ కంట్రోలర్ వివరాలు పరిశ్రమల వారీగా అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా రవాణా అధికారి వారు ప్రమాదకర రసాయనాలను తరలించే ట్యాంకర్ల వివరాలను డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారితో సమన్వయం చేసుకొని డేటాబేస్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. వారంలోపు జిల్లా క్రైసిస్ గ్రూప్ వారికి కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ప్రతి పరిశ్రమలో, ఫ్యాక్టరీలో ఒక నిర్దిష్టమైన చెక్ లిస్ట్, ఎస్ఓపి మేరకు అన్ని చర్యలు చేపట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని, సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ముని ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మురళీకృష్ణ, ఐఓసీఎల్, హెచ్పిసిఎల్, గాయత్రి డైరీ, సప్తగిరి కాంఫర్ తదితర ఫ్యాక్టరీల ప్రతినిధులు, పాల్గొన్నారు.





నవభూమి
www.navabhoomi.in
9 | విజయవాడ
గురువారం
17 | జులై,2025

# గురుకులాలలో ఖాళీలు బ్యాక్ లాగ్ సీట్లను భర్తీ చేయాలి




**మిర్యాలగూడ నవభూమి జూలై 16:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో పూర్తిగా విఫలమైందనీ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేశ్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లిక్కర్ శాఖకు మంత్రిని కేటాయించి విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద వర్గాలకు చెందిన విద్యార్థులు గురుకులాలలో చదువుతున్న రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో ఖాళీగా బ్యాక్ లాగ్ సీట్లను భర్తీ చేయకపోవడం వల్ల పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ ఉచిత విద్యను దూరం అవుతున్నారని తద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు వేలాది రూపాయలతో ప్రైవేట్ పాఠశాల పంపించి విద్యార్థులను చదివిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులు సీట్ల సర్దుబాటు విషయంలోనూ ట్రాన్స్ఫర్ల విషయంలోనూ ఎలాంటి చిన్న తప్పు ఉన్న మాకేమి సంబంధం లేదు గురుకులాల సెక్రటరీ కలవండి అంటూ జిల్లాలో ఉన్న గురుకులాల సెక్రటరీలు ఆర్సిఓలు పేద మధ్యతరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్రంలో సంబంధిత శాఖల మంత్రులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. తక్షణమే ఖాళీగా ఉన్న గురుకులాల సీట్ల విషయంలో, ట్రాన్స్ఫర్ లో విషయంలో గురుకులాల సెక్రటరీలు, జిల్లా ఆర్సిఓలకు కనీస పరిమితులతోనైనా వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో అన్ని గురుకులాల సెక్రటరీ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# అంకితభావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం తీరని లోటు




**బాపట్ల - నవభూమి :** అంకితభావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం తీరని లోటని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు. బాపట్ల జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఏమ్. సంపూర్ణ రావు ఇటీవల ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సంఘటనకు సంబంధించి ఆయన కుటుంబానికి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ. 42 లక్షల భీమా చెక్కును జిల్లా ఎస్పీ మృతుని సతీమణి మార్తమ్మ కి బుధవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సంపూర్ణ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన కుమారుడు పృథ్వీరాజ్, కుమార్తె మౌనిక చదువుల గురించి ఆరా తీశారు. కుటుంబానికి అందవలసిన బెనిఫిట్లు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం తీరని లోటని, వారి కుటుంబానికి పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. కారుణ్య నియామక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఇతర ప్రభుత్వ, పోలీస్ శాఖ నుండి మంజూరయ్యే ఇతర బెనిఫిట్లు వీలైనంత త్వరగా అందేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంపూర్ణ రావు 1991లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, వివిధ పదోన్నతులు పొంది చివరిగా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఆయన అకాల మరణం పోలీస్ శాఖకు తీరనిలోటని, ఆయన సేవలు ప్రశంసనీయమని ఎస్పీ అన్నారు. విధి నిర్వహణలో భాగంగా పోలీస్ సిబ్బంది ఎక్కువగా ద్విచక్ర వాహనాలను వినియోగిస్తున్న నేపథ్యంలో, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్పీ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా వాహనాలు నడపాలన్నారు. ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అందువల్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ భీమా నగదు చీరాల మండలంలోని గవినివారిపాలెం శాఖ యూనియన్ బ్యాంకులోని పోలీస్ శాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద మంజూరైంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏఆర్ డీఎస్పీ విజయసారధి పర్యవేక్షణలో వేల్ఫేర్ ఆర్ఐ మౌలుద్దీన్ సంబంధిత బ్యాంకు, ఇన్సూరెన్స్ సంస్థలతో సమన్వయం చేసి, భీమా నగదు వేగంగా బాధిత కుటుంబానికి అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ విజయసారధి, వేల్ఫేర్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎం.టి ఆర్ఐ శ్రీకాంత్, మృతుని సోదరుడు ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 16** ఆగస్టు 3న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో నిర్వహిస్తున్న 29వ రాష్ట్ర ఎరుకల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బిజిలి కుమార్ కోరారు. బుధవారం పురపాలక కేంద్రంలో నిర్వహించిన కరపత్రక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరుకల జాతి హక్కులు, దిశా నిర్దేశం కోసం నిర్వహిస్తున్న ఈ సభలో జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటున్నారని ఆయన అన్నారు. ఎరకలి జాతి ప్రజల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ సమావేశాన్ని జయప్రదం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న 15,000 మంది ఎరకలి జాతి ప్రజలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల అధ్యక్షులు దేవరాయ బిక్షపతి, పుడత శ్రీరాములు, దేవరాయ, సుధాకర్, దేవరాయకుమార్, పుడత కృష్ణ ,మానపాటి యాదయ్య, మానపాటి రాములు, శ్రీకాంత్ ,నాగేష్, ఆంజనేయులు ,కిష్టయ్య, జయమ్మ, దేవమ్మ, మహంకాళి, అండాలు, వెంకటేష్, యాదమ్మ, లలిత, తదితరులు ఉన్నారు.

# విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లవాడియా రాజు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 16** ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థి శాంచరణ్ కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావాడియా రాజు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని దేశ్ముఖి గ్రామంలో విజ్ఞాన్ యూనివర్సిటీలో చదువుతున్న బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి శ్యామ్చరణ్ ప్రమాదంలో మరణించిన నేపద్యంలో న్యాయం చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి వారి కుటుంబానికి సంఘీభావం తెలుపుతూ మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శ్యామ్చరణ్ చనిపోయి 106 గడుస్తున్న వారి కుటుంబ సభ్యులకు యూనివర్సిటీ అందిస్తానన్న ఎలాంటి న్యాయం చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న యూనివర్సిటీ పోకడను వెంటనే మార్చుకోవాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మంగళ మహానాడు నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తెగుళ్ళ శ్రీనివాస్ నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సురేష్ కుమార్

**మిర్యాలగూడ నవభూమి, జూలై 16:-** మిర్యాలగూడ తహసీల్దార్ గా ఎస్.సురేష్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు మాడ్గులపల్లి తహసీల్దార్ గా ఉన్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇంచార్జి తహసీల్దార్ అయిన సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ నుండి చార్జీ తీసుకున్నారు.

# పీ4 కార్యక్రమం లక్ష్యాలను చేరుకోవాలి



**అనంతపురం, జులై 16 నవభూమి** పీ4 కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని, ఇందులో మంచి ఫలితాలు రావాలంటే అధికారులు శ్రద్ధ పెట్టి మనసుతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జీరో పావర్టీ పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ ప్లానింగ్ శాఖ సమగ్ర టీం అధికారి సాయి సాత్విక్ పీ4 కార్యక్రమం, మార్గదర్శకుల రిజిస్ట్రేషన్, తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, ఇందులో నెలకొన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జీరో పావర్టీ పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ప్రామాణికమైన డ్రైవ్ లాగా చేపడుతున్నారని, ఒక వేదిక ఏర్పాటుచేసి ఈ కార్యక్రమాన్ని చేయమని చెప్పారని, ఇందులో మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా 68,381 మంది బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, ఇందులో దాతలకు (మార్గదర్శకులకు) ఇప్పటివరకు 18,396 మందిని దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా 49,985 మంది బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వాల్సి ఉందని, ఇందుకోసం మార్గదర్శకులను వేగంగా గుర్తించాలన్నారు. పీ4 కార్యక్రమం కింద మార్గదర్శకులు ఏం చేయాలి, ఈ కార్యక్రమం ఉద్దేశం ఏమిటి అనేదానిపై అవగాహన కల్పించాలన్నారు. ఏ బంగారు కుటుంబాన్ని ఏ మార్గదర్శకునికి దత్తత ఇవ్వాలి అనేది చాలా ముఖ్యమైనదన్నారు. మార్గదర్శకులకు వారి దగ్గర్లో ఉన్న బంగారు కుటుంబాలని దత్తత ఇవ్వాలని, దీని ద్వారా బంగారు కుటుంబాలకు మంచి జరుగుతుందన్నారు. బంగారు కుటుంబాల గురించి మార్గదర్శకులకు పూర్తిస్థాయిలో వివరాలు తెలియజేయాలని, బంగారు కుటుంబాల కష్టాలు, వారికి కావలసినది కనిపెట్టి దాని తొలిగించే కార్యక్రమం మార్గదర్శకుల ద్వారా చేయించాలన్నారు. పీ4 కార్యక్రమం పాలసీని చివరిమనిషి దాకా తీసుకెళ్లాలని, బంగారు కుటుంబాలకు, మార్గదర్శకులకు సమాచారం పక్కాగా ఉంటేనే ఈ కార్యక్రమం ఉద్దేశం నెరవేరుతుందని, ఇందుకనుగుణంగా క్షేత్రస్థాయి అధికారులు పనిచేయాలన్నారు. జిల్లాలో తాడిపత్రి రూరల్, ఎల్లనూరు, బొమ్మనహాళ్, కళ్యాణదుర్గం, విడపనకల్లు, తదితర కొన్ని మండలాలు మార్గదర్శకుల గుర్తింపులో చాలా వెనుకబడి ఉన్నాయని, వెంటనే ప్రత్యేక దృష్టి సారించి మార్గదర్శకులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత ఇచ్చే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ఆశోక్ కుమార్, ఆర్డీఓ కేశవనాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పే నాయక్, రామ్మోహన్, మల్లికార్జునుడు, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడలో ఇకపై వారంలో

# రెండు రోజులు ప్రత్యేక ప్రజావాణి

◆ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ◆ భూభారతికి 80వేల దరఖాస్తులు ◆ అదనపు కలెక్టర్ అమిత్
◆ శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు





**మిర్యాలగూడ నవభూమి, జూలై 16:-** మిర్యాలగూడ నియోజకవర్గం, పట్టణ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి బుధవారం, శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. బుధవారం మున్సిపల్ ప్రత్యేక అధికారి ఛాంబర్ లో ప్రత్యేక అధికారి, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ , డీఎస్పీ కె.రాజశేఖరరాజు, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ లతో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెవిన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులతో ప్రజా సమస్యల ఫిర్యాదుల కోసం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు 100 రోజుల ప్రత్యేక కార్యచరణ రూపకల్పన చేసినట్టు తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అంటు వ్యాధులు, విష జ్వరాలు సోకకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. వారానికి 5 వార్డుల చొప్పున మురుగు కాల్వల పూడిక తీత పనులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా వసతిగృహాలు, గురుకులాలు, పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల నుండి పట్టణానికి వచ్చే వారికోసం మౌలిక వసతుల కల్పన చేయనున్నట్టు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రాజీవ్ చౌక్ నుండి ఈదులగూడ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పట్టణంలోని బై పాస్ రోడ్డుపై నందిపాడు, చింతపల్లి ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు కొద్దిరోజులలోనే ప్రారంభం అవుతున్నాయన్నారు. కొన్ని సాంకేతిక సమస్యల వల్ల పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో గంజాయి నివారణ కోసం పోలీసుల ప్రత్యేక చెకింగ్ పరికరాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అర్ధరాత్రి 11 తర్వాత రోడ్లపైకి వచ్చేవారు గుర్తింపు పత్రాలు కలిగి ఉండాలని లేనిచో పోలీస్ వారు తగిన చర్యలు తీసుకుంటారన్నారు. పట్టణంలో శాంతి భద్రత కోసం పలు చోట్ల నూతనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో భూ వివాదాలలో తల దూర్చుతూ రౌడీయిజం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. భూభారతిలో అన్ని భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. ఇంకా అర్హులను గుర్తించి పంపిణీ చేస్తామన్నారు. రేషన్ కార్డులు పెరిగినందున బియ్యం తీసుకునేందుకు ఇబ్బందులు లేకుండా మరి కొన్ని కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. సలహాలు సూచనలు ఏమి ఉన్నా తెలపాలన్నారు. నియోజకవర్గ ప్రధాన పట్టణ అభివృద్ధి కోసం మనందరం కలిసి పనిచేయాలని కోరారు. భూ భారతికి మిర్యాలగూడ డివిజన్ లో సుమారు 80,000 దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలన చేసి పరిష్కరిస్తున్నామని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూమి కోల్పోయిన, ఇళ్లు పోయిన ఇప్పటివరకు 26 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. ఇసుక సమస్య లేకుండా చేస్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గం, పట్టణంలో శాంతిభద్రతలను మెరుగు పరచండి, గంజాయి నివారణకు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని డిఎస్పి రాజశేఖరరాజు వివరించారు. అంటు వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, ఎఇ నవీన్, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టిపిఎస్ అంజయ్య, టిపిబిఓ సాయితేజ? పర్యావరణ ఇంజనీర్ శ్వేత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి




**సిరిసిల్ల జులై 16 నవభూమి బ్యూరో** సిరిసిల్లలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పార్లమెంటు కో కన్వీనర్ కానీమెని చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ....గత బిఆర్ ఎస్ ప్రభుత్వహయాంలో అంత అవినీతే జరిగిందన్నారు డబుల్ బెడ్ రూమ్ పంపకాల విషయంలో ఒక్కొక్కరి దగ్గర ఎంత దోచుకున్నారో ప్రజలు గ్రహించాలన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు జాగలు కొనుక్కొని సంపాదించుకున్నారని. కార్లలో తిరుగుతూన్నరని ప్రజలు గమనించలన్నారు. బి ఆర్ ఎస్ నాయకులది అంత అవినీతే చర్చకు రమంటే రారు అసెంబ్లీ లో మాట్లాడదాం రా స్వామి అని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సార్లు బహిరంగ సభలో అడిగిన రారు ఇలాంటి వాళ్ళను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి జరగదని ఎందుకంటే రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ నాయకులు గెలిస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు ప్రజలు ఒక్కసారి అలోచించలన్నారు బి ఆర్ ఎస్ 10సంవత్సరాలు పాలించ్చినప్పుడు ఎవరికైనా రేషన్ కార్డు ఇచ్చిందా ఒక్కసారి అలోచించాలాన్నారు,కాంగ్రెస్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టింది. 500రూపాయలకె గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. మహిళలు ఆడపడుచులు ఒక్కసారి ఎవరి ప్రభుత్వం లో అభివృద్ధి జరిగిందో అలోచించలన్నారు బి ఆర్ ఎస్, మాటలకూ మోస పోకుండఉండాలన్నారు,బి ఆర్ ఎస్ రాష్ట్రన్ని అప్పుల కుప్ప చేసి కనీసం ప్రజల కు సమాధానం కూడ చెప్పకుండా పారిపోతున్నరన్నారు అయినా అప్పులు కట్టుకుంటూ అభివృద్ధి ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ వస్తున్నారు ఈ గత ప్రభుత్వ అప్పుల వలన ఇచ్చిన హామీలు కాస్త ఆలస్యం అయినా ఖచ్చితంగా అమలు చేసి తిరుతమన్నారు. మహిళలు అప్పులు ఉన్న సంసారం సక్కబడాలంటే ఎన్ని తిప్పలు ఉంటాయో ఆడపడుచు లు అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ కానీ మేని చక్రధర్ రెడ్డి, గోనె ఎల్లప్ప, సత్తు శ్రీనివాస్ రెడ్డి, పొన్నం లక్ష్మణ్ గౌడ్, వంగరి దత్తు, సామల బాబు, మధుసూదన్ రెడ్డి, దుర్గయ్య కనకయ్య శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఈదులపూసపల్లి పాఠశాలలో టైలు, బెల్ట్‌లు, నోట్‌బుక్‌ల పంపిణీ

### తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా-స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం





**మహబూబాబాద్ టౌన్ జూలై 16, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ మండలంలోని ఎంపీపీఎస్ ఈదులపూసపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు టైలు, బెల్ట్‌లు, ప్రభుత్వ నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులపై స్ఫూర్తి ఫౌండేషన్ చూపుతున్న ఔదార్యం అభినందనీయం అన్నారు. విద్యార్థులలో అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలనే సంకల్పంతో తమ సంస్థ ఈ విధమైన కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలే ఉత్తమమైన వేదికలని, తల్లిదండ్రులు వీటిలోనే తమ పిల్లలను చేర్పించాలని సూచించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. అనిత అధ్యక్షత వహించగా, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పూజారి వీరయ్య, ఉపాధ్యాయులు వేణు, సత్యనారాయణ రెడ్డి, కృష్ణవేణి, సుధాకర్, షమమ్, వసంత తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో డెస్క్ బెంచీలు ఏర్పాటు

### విద్యార్థుల సంఖ్యకనుగుణంగా తరలింపు

### ఆకస్మిక తనిఖీ.. కొద్దిగంటలోనే సమస్య పరిష్కారం



**సిరిసిల్ల జులై 16 నవభూమి బ్యూరో** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని మారుపాక లోని ప్రభుత్వ విద్యాలయంలో డెస్క్ బెంచీలు ఏర్పాటు చేశారు. వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని మారుపాక లోని ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డెస్క్ బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్న విషయాన్ని పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా డెస్క్ బెంచీలు వెంటనే సర్దుబాటు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. దీంతో వారు విద్యార్థులకు సరిపడా డెస్క్ బెంచీలు తరలించి, విద్యాలయంలో ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసిన కొద్ది గంటలోనే సమస్య పరిష్కారం అవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# జట్టుపోల్‌లో 18న జరిగే సీఎం సభకు భారీ ఎత్తున జనసమీకరణ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**వీపనగండ్ల జులై 17 నవభూమి** కొల్లాపూర్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు బహిరంగ సభ కు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతారు. మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు మహిళ సంఘాల మహిళలు యువకులు ఈ సభకు భారీగా తరలిరావాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, మాట్లాడుతూ,,, కొల్లాపూర్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా పలుకుతారని అన్నారు. రేపు పెంట్లవెల్లి మండలం జట్టుపోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఈనెల 18 తేదీన పలు అభివృద్ధి పనులకు స్థాపన చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా జన సమీకరణం చేసి ఈ సభకు కార్యకర్తలను నాయకులను యువ నాయకులను మహిళ సంఘాల మహిళలను ఈ సభకు భారీ ఎత్తున తరలిస్తామని, ఈ ఈ సభకు నాయకులు కార్యకర్తలకు యువ నాయకులు భారీ ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి, ఎల్లయ్య, రమేష్ గౌడ్, రామచంద్రయ్య, శ్రీకాంత్, హుస్సేన్, జుర్రు నరసింహ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

